# పేదల సంక్షేమమే మా ధ్యేయం



గుమ్లాపూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

- ఆదరిస్తే మరింత అభివృద్ధి చేస్తా
- ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు
- బీఆర్‌ఎస్ చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్
- ఆరు గ్రామాల్లో జోరుగా ప్రచారం
- బ్రహ్మరథం పట్టిన ప్రజలు

చొప్పదండి, అక్టోబర్ 19: తెలంగాణ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి అనేక పథకాలు అమలు చేస్తున్నారని, అవే కేసీఆర్ మూడోసారి సీఎం అయ్యేందుకు దోహదపడుతాయని చొప్పదండి ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని గుమ్లాపూర్, కాట్నపల్లి, సాంబయ్యపల్లి, కోనేరుపల్లి, మల్లన్నపల్లి, రుక్మాపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ప్రచారంలో భాగంగా ఆయన గ్రామాల్లో గడపగడప తిరుగుతూ ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ, నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో తనను మరోసారి ఆదరించి భారీ మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఎన్నికలైన తర్వాత ఇప్పటిదాకా ఏనాడూ నియోజకవర్గానికి రాని స్థానికేతరులైన ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని, స్థానికుడినైన తనను మరోమారు ఆదరించి కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించి అధికారంలో వచ్చిన వెంటనే అమలు చేయబోయే పథకాల గురించి వివరించారు. తొమ్మిదేండ్లలో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేసి తీరుతామని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోయి ఓటేస్తే 5ఏళ్లు గోసపడుతామని, తెలంగాణ ప్రభుత్వ పథకాలు నిలిచిపోయే ప్రమాదముందని హెచ్చరించారు. ప్రచారంలో జిల్లా గ్రంథాలయసంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి, ఎంపీపీ చిలుక రవీందర్, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య-వినయ్, సింగిల్‌విండో చైర్మన్లు వెల్మ మల్లారెడ్డి, మినుపాల తిరుపతిరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్‌గౌడ్, సర్పంచులు అప్పిడి సౌజన్య, లింగంపల్లి లావణ్య, పెద్ది శంకర్, వెల్మ నాగిరెడ్డి, గుంట రవి, మాజీ జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య, మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణహరి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్‌వై నియోజకవర్గ ఇన్‌చార్జి బందారపు అజయ్‌కుమార్ గౌడ్, బీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే సుంకె

# అభివృద్ధిని చూసే చేరికలు

- బీఆర్‌ఎస్‌ను మళ్లీ గెలిపించేందుకే ఇతర పార్టీల నుంచి రాక
- ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్

ఇల్లంతకుంట, అక్టోబర్ 19 : రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసే కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్‌ఎస్‌లోకి వస్తున్నారని మానకొండూర్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రసమయి బాలకిషన్ తెలిపారు. రాష్ట్రంలో మూడోసారి బీఆర్‌ఎస్‌ను అధికారంలోకి తెచ్చేందుకే ఇతర పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు తమ పార్టీలో వెల్లువలా చేరుతున్నారని చెప్పారు. గురువారం ఇల్లంతకుంట మండలంలోని పత్తికుంటపల్లిలో ఆయన పర్యటించగా, గ్రామస్తులు పూల మాలతో సత్కరించి, భారీ మెజార్టీతో గెలిపిస్తామని భరోసా ఇచ్చారు. దీంతో సంతోషం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, వారినుద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, నాయకులు పాల్గొన్నారు.



తిమ్మాపూర్‌లో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

### బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు

తిమ్మాపూర్ రూరల్, అక్టోబర్ 19: మండలానికి చెందిన బీజేపీ నాయకుడు కోమటిరెడ్డి కిష్టారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ రెడ్డి అంజిరెడ్డితో పాటు పలువురు నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. తిమ్మాపూర్‌లోని పార్టీ కార్యాలయంలో వారికి రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు దేవేందర్ రెడ్డి, పోరండ్ల సర్పంచ్ తిరుపతిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

- రూ.వెయ్యి కోట్లతో పనులు చేపడతా
- మరో సిద్దిపేటలా మారుస్తా
- బీఆర్‌ఎస్ హుజూరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి
- తొమ్మిది గ్రామాల ముఖ్య కార్యకర్తలతో సమావేశం



దేశాయిపల్లిలో బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి కౌశిక్‌రెడ్డి

వీణవంక, అక్టోబర్ 19: ఒక్కసారి ఆశీర్వదించండి .. రూ.వెయ్యి కోట్లు తెచ్చి హుజూరాబాద్ నియోజకవర్గాన్ని మరో సిద్దిపేటలా అభివృద్ధి చేస్తానని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం వీణవంక మండలంలోని నర్సింహులపల్లి, కోర్కల్, దేశాయిపల్లి, మల్లారెడ్డిపల్లి, లస్మక్కపల్లి, కనపర్తి, బేతిగల్, నర్సింగాపూర్, వల్భాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. మూడోసారి కేసీఆరే సీఎం అవుతారని, హుజూరాబాద్‌లో కూడా గులాబీ జెండా ఎగురవేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కార్యకర్తలను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ముసిపట్ల రేణుక-తిరుపతిరెడ్డి, జడ్పీటీసీ మాడ వనమాల-సాధవరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రఘుపాల్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ చైర్మన్ తిరుపతిరెడ్డి, సర్పంచులు మర్రి వరలక్ష్మి-స్వామి, దాసారపు సుజాత-లక్ష్మణ్, పర్లపెల్లి రమేశ్, మోరె సారయ్య, ఎంపీటీసీలు సంగ స్వరూప-సమ్మయ్య, ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్, బీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షులు సంది సమ్మిరెడ్డి, రాజయ్య, శశికుమార్, నాయకులు సంపత్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, గంగారెడ్డి, మేకల శ్రీనివాస్‌రెడ్డి, నిమ్మల రమేశ్, శనిగరపు గోపి, బండారి రవి, ముద్దసాని శ్రీనివాస్, దూలం శ్రీనివాస్, రఘురామ్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, దూలం గోపి, కోమల్‌రెడ్డి, గుమ్మడి సంపత్, పూదరి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

### జమ్మికుంట పట్టణంలో పర్యటన

జమ్మికుంట, అక్టోబర్ 19: జమ్మికుంట పట్టణంలోని 5, 6, 17, 18, 19, 20 వార్డుల్లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి గురువారం పర్యటించారు. ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశాల్లో మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్నాకోటి, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మల్కపేట బిడ్డ చల్మెడను గెలిపించండి



సుద్దాలలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్

- కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్‌ను మరోసారి సీఎంను చేయండి
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బీ వినోద్‌కుమార్
- బీఆర్‌ఎస్ అభ్యర్థి లక్ష్మీనర్సింహారావుతో కలిసి కోనరావుపేట మండలంలో ప్రచారం

కోనరావుపేట, అక్టోబర్ 19: వేములవాడ బీఆర్‌ఎస్ అభ్యర్థి మల్కపేటకు చెందిన చల్మెడ లక్ష్మీనరసింహారావును ఒక్కసారి ఆశీర్వదించాలని, అఖండ మెజార్టీతో గెలిపించాలని, కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేయాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నాయకుల మాయమాటలను నమ్మవద్దని, ఏమాత్రం పొరపాటు చేసినా అధోగతి పాలుకాక తప్పదని హెచ్చరించారు. కాంగ్రెస్ అరవై ఏండ్ల పాలనలో ప్రజలు అరిగోస పడ్డారని, కరెంట్ రాక, తాగు, సాగు నీరు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ, నేడు సీఎం కేసీఆర్ 24 గంటల కరెంట్, తాగు, సాగునీరు ఇస్తున్నారని చెప్పారు. గురువారం కోనరావుపేట మండలం సుద్దాల, పల్లిమక్త, కనగర్తి, ధర్మారం, మర్తనపేట, నాగారం, రాజన్నగొల్లపల్లి గ్రామాల్లో చల్మెడతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ప్రభుత్వ పథకాలను వివరిస్తూ.. ఓట్లు అభ్యర్థించారు. ఆయాచోట్ల మాట్లాడుతూ, రాష్ట్రం రాకముందు రాత్రిపూట కరెంట్‌కు అనేక మంది రైతులు బలయ్యారని, కరెంట్‌షాక్‌లు, విషపురుగుల కాటుకు కన్నుమూసిన పరిస్థితి ఉండేదని గుర్తుచేశారు. తాగునీటి కోసం బోరింగ్‌ల వద్ద మహిళలు బిందెలతో బారులుతీరి గుక్కెడు నీటి కోసం కుస్తీలు పట్టే దుస్థితి ఉండేదన్నారు. పంటలకు గిట్టుబాటు ధర లేక, ఎరువుల కోసం చెప్పులు క్యూలైన్లో పెట్టి రైతులు అవస్థలు పడ్డారని తెలిపారు. ప్రజల కష్టాలు, కన్నీళ్లు దూరం చేసేందుకే సీఎం కేసీఆర్ అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని చెప్పారు. అందులో భాగంగానే 24 గంటల ఫ్రీ కరెంట్, ఇంటింటికీ మిషన్ భగీరథ నీళ్లు, రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లాంటి అద్భుత పథకాలను ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. ప్రజలు ఆలోచించి ఓటేయాలని, అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్న కేసీఆర్‌ను మరోసారి సీఎం చేయాలని పిలుపునిచ్చారు. ఆయా గ్రామాల్లో వినోద్, చల్మెడకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎంపీపీ చంద్రయ్యగౌడ్, జిల్లా సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, మార్కెఫెడ్ డైరెక్టర్ నర్సయ్య, సింగిల్ విండో చైర్మన్ సంకినేని రామ్మోహన్‌రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గోపు పరశురాములు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, ఆర్బీఎస్ మండల కోఆర్డినేటర్ గోగు ప్రతాపరెడ్డి, సర్పంచులు దేవలక్ష్మి, అనిల్, భారతి, లావణ్య, అరుణ, వంశీకృష్ణారావు, వసంత, ఎంపీటీసీ కాశవేణి మమత, యూత్ నేత ముష్కం జీవన్‌గౌడ్, సీనియర్ నాయకుడు న్యాలకొండ రాఘవరెడ్డి పాల్గొన్నారు.

### ఒక్క అవకాశం ఇవ్వండి

మల్కపేటవాసిగా, మీలో ఒకడిగా మీ ముందుకు వస్తున్న. ఒక్కసారి అవకాశం ఇస్తే మీ కండ్ల ముందు ఉంటా. మీ సమస్యలను పరిష్కరిస్త. అభివృద్ధి చేసి చూపిస్త. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో పెండింగ్ పనులను పూర్తి చేయిస్త. సీఎం కేసీఆర్ అన్ని వర్గాలకు మేలు చేస్తున్నడు. అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నడు. ఈ ప్రగతి కొనసాగాలంటే మళ్లీ బీఆర్‌ఎస్సే రావాలి. కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్‌ను సీఎంగా చేయాలి.

*- చల్మెడ లక్ష్మీనరసింహారావు,*
*బీఆర్‌ఎస్ వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి*

# హుజూరాబాద్ వాసికి అరుదైన గుర్తింపు

- పార్లమెంట్‌లో ప్రసంగించేందుకు చొల్లేటి సాయికృష్ణారెడ్డి ఎంపిక



హైదరాబాద్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో పాల్గొని మాట్లాడుతున్న సాయికృష్ణారెడ్డి (మధ్యలోని వ్యక్తి)

హుజూరాబాద్‌టౌన్, అక్టోబర్ 19: హుజూరాబాద్ మండలం పోతిరెడ్డిపేట గ్రామానికి చెందిన భారత రాష్ట్ర సమితి నాయకుడు చొల్లేటి సాయికృష్ణారెడ్డికి పార్లమెంట్‌లో ప్రసంగించే అరుదైన అవకాశం లభించింది. యువతను రాజకీయాల్లో ప్రోత్సహించడమే లక్ష్యంగా సిటిజన్ ఇండియా జాతీయ యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా యువతీ యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించి, మొత్తం 20 మందిని ఎంపిక చేయగా, ఇందులో బీఆర్‌ఎస్ నాయకుడు చొల్లేటి సాయికృష్ణారెడ్డి చోటు దక్కించుకోవడం గమనార్హం. సాయికృష్ణారెడ్డి వచ్చే ఫిబ్రవరిలో ఢిల్లీ పార్లమెంట్ బిల్డింగ్‌లో జరుగబోయే జాతీయస్థాయి యూత్ పార్లమెంట్‌లో పాల్గొని ప్రసంగించనున్నారు. బీటెక్ వరకు చదివిన ఆయన రాజకీయాలపై ఆసక్తితో మొదట కాంగ్రెస్‌లో చేరారు. ఆ తర్వాత భారత రాష్ట్ర సమితిలో చేరి కీలకంగా పని చేస్తున్నారు.